## కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నాడే కాంగ్రెస్ వాళ్ళను కొనుక్కోండు

**అధికారం కోసం కేసీఆర్ ఎంతకైనా తెగిస్తాడని ఎంపీబండి సంజయ్ మాట్లాడారు**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుకోండని బండి సంజయ్ చెప్పడం నేరమా**

**బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



కరీంనగర్ జనవరి 16(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం అత్యధిక మెజారిటీతో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన కెసిఆర్ కాంగ్రెస్ శాసనసభ్యులను కొనుక్కున్నారని, రెండవసారి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా 12 మంది కాంగ్రెస్ శాసనసభ్యులను కెసిఆర్ లాక్కున్నారని , ప్రస్తుతం అధికారం కోల్పోయిన కేసీఆర్ మళ్లీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయరని గ్యారంటీ ఏముంది..? కాంగ్రెస్ జాగ్రత్తగా ఉండాలని మాత్రమే ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ను కెసిఆర్ కూల్చే కుట్ర చేస్తున్నారని ఎంపీ బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపైకరీంనగర్ సిటీ కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేయడాన్ని ఆయన తప్పు పట్టి తీవ్రంగా ఖండించారు. కెసిఆర్ ప్రభుత్వం లోగడ రెండుమార్లు అధికారంలో కొనసాగిన సమయంలో ఇతర పార్టీ నేతల ఫిర్యాంపులు జరిపారని, ఆనాడు కెసిఆర్ ప్రభుత్వానికి అవసరమైన సంఖ్యా బలం ఉన్నా కూడా కాంగ్రెస్ శాసనసభ్యులను బిఆర్ఎస్ లో చేర్చుకున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో లేని కెసిఆర్ ఏ లాంటి కుట్రలైనా చేస్తాడని, అనేకమంది కాంగ్రెస్ శాసనసభ్యులు కేసీఆర్ తో టచ్ లో ఉన్నారని , కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని ,ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాగ్రత్తగా ఉండాలని ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచన చేస్తే నేరం ఎట్లా అవుతుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల వ్యవహారాలు చూస్తుంటే రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్కు మేలు చేసేలా ఉన్నాయన్నారు. కేవలం బండి సంజయ్ లక్ష్యంగా ఫిర్యాదు చేసినట్లు స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎంపీ బండి సంజయ్ పై బురదజల్లే కార్యక్రమాలు మానుకొని, ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తతో ఉండాలన్నారు.

## రైతులను బెదిరించిన విలేకరులపై కేసు నమోదు

కోదాడ/ నడిగూడెం: జనవరి16( వాయిస్ టుడే ప్రతినిధి.) సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన మిర్యాల ఆంజనేయులు ఫిర్యాదు చేయనైనది ఏమనగా ,రత్నవరం గ్రామంలో తన వ్యవసాయ పొలంలో చెరువు తీసి చేపలు పెంపకం చేయుచుండగా అట్టి దాని గురించి యాడ్ ఇవ్వడానికి రామకృష్ణ, రవి అనే విలేకరులు డబ్బులు ఇవ్వాలని లేనట్లయితే సంబంధిత అధికారులకు చెప్పి కేసులు చేపిస్తామని బెదిరిచ్చినారని, అలాగే అదే గ్రామానికి చెందిన మిర్యాల గురుస్వామి అనే వ్యక్తిని కూడా డబ్బులు ఇవ్వాలని బెదిరించినారని ఫిర్యాదు చేయడమైనది ఇట్టి విషయం పైన ఆ ఇద్దరు విలేకరుల పైన కేసు నమోదు చేయనైనదని నడిగూడెం ఎస్ఐ ఎం ఏడుకొండలు తెలిపారు.



## జాన్ పహాడ్ దర్గా ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం

**ఆహ్వాన పత్రిక అందజేసిన దర్గా నిర్వాహకులు, మైనార్టీ నాయకులు**


హుజుర్‌నగర్, జనవరి 16(వాయిస్ టుడే ప్రతినిధి ) హుజూర్నగర్ నియోజకవర్గంలోని జాన్ పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రావలసిందిగా ఆహ్వానిస్తూ ఇరిగేషన్ అండ్ %డజ=ఞ% , సివిల్ సప్లైస్ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ను జాన్ పహాడ్ ముజావార్ సయ్యద్ జాని , నియజకవర్గం మైనార్టీ ప్రెసిడెంట్, పీర్ల చావిడి ముజావర్ షేక్ సైదా లు మంత్రి కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవాల ఆహ్వానం పత్రికను అందచేసి మంత్రి ఉత్తమ్ కు, ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అష్రఫ్ అలీ, హనీఫ్, ఇతర మైనార్టీ నాయకులు ఉన్నారు.

## జోరుగా చేరికలు



సూర్యాపేట ,జనవరి16 (వాయిస్ టుడే ప్రతినిధి.) సూర్యాపేట లో న్యూడెమోక్రసీ నుండి సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా లో చేరిన కారింగుల వెంకన్న, ఎస్కే.సయ్యద్, కొర్వి పాపయ్య, వీరబోయిన రమేష్, చిత్తలూరు లింగయ్య, కారింగుల సైదులు కి పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,పార్టీ రాష్ట్ర నాయకులు గోకినపల్లి వేంకటేశ్వర రావు కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మయ్య, భూక్యా రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ,రేణుక, జయమ్మ,వీరబాబు, పర్శురం, కర్ణకార్, గులాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



హుజుర్ నగర్, జనవరి 16( వాయిస్ టుడే ప్రతినిధి ) సూర్యాపేట జిల్లా హుజూనగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన తుమ్మకొమ్మ సోమేశ్. తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామకాల్లో పోలీస్ ఉద్యోగానికి సాధించడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి పోలీస్ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల ఎంపీటీసీ విజయమ్మ, మాజీ ఎంపీటీసీ నిజాముద్దీన్,గ్రామ పెద్దలు కలిసి సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సోమేశ్ కోరికను నెరవేర్చినందుకు అభినందించారు.

# ధర్మం గెలవాలంటే వెంటనే పార్లమెంట్లో బిల్లు పెట్టాలి

**కల్వల శరత్ మాదిగ**

**MRPS MSP జిల్లా ఇంచార్జి....**



పెద్దపెల్లి జిల్లా: జనవరి. 16 (వాయిస్ టుడే) గోదావరిఖని: డా. బి ఆర్ అంబేద్కర్ ఎస్సీల జాబితాలో ఉన్న ప్రతి కులానికి విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో అవకాశాలు లభించాలనే లక్ష్యంతో రాజ్యాంగంలో రిజర్వేషన్లను కల్పించడం జరిగిందని, కానీ గత ఏడు దశాబ్దాలుగా ఆ రిజర్వేషన్లు అమలు కాలేదు అన్నారు

గోదావరిఖని లోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ MSP జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా మంతిని చందు మాదిగ అధ్యక్షతన జరిగింది.కల్వల శరత్ మాదిగ

MRPS MSP జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన పాలకులు ఎస్సీల మధ్య అంతర్గతంగా పెరిగిన అసమానతలను తొలగించే ప్రయత్నం చేయకపోవడం దారుణమని అన్నారు. రిజర్వేషన్లు కోసం మంద కృష్ణ మాదిగ దండోరా ఉద్యమం స్థాపించిన తరువాతనే మాదిగ మరియు ఉప కులాల ప్రజలకు జరిగిన అన్యాయం వెలుగులోకి వచ్చిందని అన్నారు. మొదటి దశలో పెద్ద ఎత్తున పోరాటం చేసి వర్గీకరణ ను సాధించుకుంటే కొంత మంది స్వార్థపరులు సుప్రీం కోర్టు కెక్కి రద్దు చేయించారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని,దర్మమైందని సమాజం యావత్తు అంగీకరించిందని , కనుక ధర్మం గెలవాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని అన్నారు. ప్రస్తుతం ఉద్యమాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామని , ఈ నిర్మాణంలో పెద్ద ఎత్తున మదిగ మరియు ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పెద్దపల్లి MSP జిల్లా కమిటి నియమాకము
అధ్యక్షులు : మంథని చందు మాదిగా
అధికార ప్రతినిధి :సిరిసిల్ల శంకర్ మాదిగా
ప్రధానకార్యదర్శి : మడిపెల్లి దశరథం
ఉపాధ్యక్షులు పల్లె బాపు మాదిగ
దాసరి కిషన్ మాదిగ
తాండ్రీ శ్రీనివాస్ మాదిగ
కార్యదర్శి : కాంపెల్లి శ్రీనివాస్ మాదిగ
ఈదునూరి కొమరయ్య మాదిగ
కాసిపేట రాజయ్య మాదిగా
పుల్లారి రాజయ్య మాదిగ
పుల్లారి సాగర్ మాదిగ

MRPS పెద్దపల్లి జిల్లా కమిటి ఏకగ్రీవంగా ఎన్నుక
అధ్యక్షులు : బచ్చుల రజనీకాంత్ (రామగుండం)
అధికార ప్రతినిధి :-పొట్లరమేష్ మాదిగ
ప్రధాన కార్యదర్శి : ఇమానూరి సాగర్ మాదిగ
ఉపాధ్యక్షులు -బూడిద రమేష్ మాదిగ
ముల్కల శ్రావణ్ మాదిగ
కార్యదర్శి :- కనుకుంట్ల అజయ్, అంబాల రవి తేజ
చండపాక చందు, ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు తెలియజేస్తున్నాము.

MSP జిల్లా కన్వీనర్ గా పని చేసిన అంబాల రాజేందర్ సీనియర్ నాయకులు మంద రవి మాదిగను రాష్ట్ర కమిటికి నియనుతులు కావడం జరిగింది

# రాయికల్ ఘనంగా కనుమ పండుగ

**గోమాత పూజోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



రాయికల్ పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి కి చెందిన శ్రీ కృష్ణ డైరీ ఫామ్ లో కనుమ పండుగ సంబరాలలో భాగంగా నిర్వహించిన గోమాత పూజోత్సవం కు ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. కనుమ విశిష్టత గురించి మాట్లాడుతు రైతు పొలం దున్ని, విత్తనాలు విత్తి, పంటలు పండిచి వాటిని ఇంటికి చేర్చడంలో పశువుల ప్రాధాన్యత ఎక్కువ ఉంటుంది. అలాగే ఆవులు, ఎనుములు మొదలైన వాటి వల్ల పాడి కూడా రైతుకు మరొక ఆదాయ వనరుగా దోహదం చేస్తుంది. పశువుల పేడ పొలాలకు మంచి ఎరువుగా సహాయపడుతుంది. నిజానికి ఇలాంటి సేంద్రియ ఎరువులు ఉపయోగించి పండించే పంటల దిగుబడి మరియు ఆ ధాన్యాలు, కాయలు, పండ్ల యొక్క రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఇలా అన్ని విధాలా రైతుకు పశువులకు మధ్య అనుబంధం ఎంతో దృఢమైనది.

గ్రామాలలో కొందరు రైతులు పశువులను తమ ఇంటి కుటుంబ సభ్యులలో ఒకరిగా చూసుకుంటారు కూడా. అలాంటి పశువులు సంవత్సరం అంతా తమకు ఎంతో సహాయంగా ఉంటున్నందుకు కృతజ్ఞత చెప్పుకునే పండుగగా ఈ కనుమ లేదా పశువుల పండుగలో అంతరార్థం. కనుమ పండుగ రోజు ఉదయాన్నే పశువులను శుభ్రంగా కడిగి(స్నానం చేయించి) వాటికి పసుపు కుంకుమ పెట్టి, మెడలో గజ్జెల పట్టీ, కాళ్ళకు మువ్వలు వేస్తారు. పెన్సిల్ ను పదునుగా చెక్కినట్టు పశువుల కొమ్ములను పదును చేస్తారు. ఆ కొమ్ములకు రంగులు వేస్తారు. రంగురంగుల కాగితాలు, రిబ్బన్లు కొమ్ములకు అందంగా అలంకరిస్తారు. అలాగే పశువుల ఒంటిమీద అందడం బిళ్ళలతో తయారు చేసిన వస్త్రాలు వేస్తారు. ఇలా పశువుల కొమ్ముల నుండి వాటి తోకల వరకు అన్నిటినీ సృజనాత్మకత జోడించి ఆకర్షణగా రూపుదిద్దుతారు పంట కోసం కష్టపడే ఎడ్లను గోవులను పూజించే సంస్కృతి చాలా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యడి మహిపాల్ రెడ్డి, సనాజ ఎద్దండి దివాకర్ రెడ్డి సింధుజ,గోపి రాజారెడ్డి మాధవి,మండల అధ్యక్షులు కొండపల్లి రవీందర్ రావు, గుఱ్ఱం మహేందర్ గౌడ్,ఎద్దండి భూమరెడ్డి, పొన్నం శ్రీకాంత్ గౌడ్,మహమ్మద్ షాకిర్,మున్ను,రాజీవ్,సాగర్,రాకేష్ నాయక్, అశోక్ జలపతి రెడ్డి,పరచ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృదేవతలకు మచ్చ తేకు మానవత్వం మంట గలుపకు..

**సైదాపూర్( వాయిస్ టుడే)**

మీ కోసం నిద్రాహారాలు దూరం ఐతరు ఐనా
మీ క్షేమమేముఖ్యం అనుకుంటరు మాతృదేవతలు.
మీ కోసం ఎన్నో పస్తులు ఉంటరు ఐనా
మీ ఆనందమే లక్ష్యం
అనుకుంటరు మాతృదేవతలు.
మీ కోసం శానా కష్టపడ్తరు ఐనా
మీ మంచే కోరుకుంటరు మాతృదేవతలు.
మీ కోసం కన్నీళ్లు దాసుకుంటరు ఐనా
మీ మేలు కోరుకుంటరు మాతృదేవతలు.
మీ కోసం పాత బట్టలైన కడ్తరు ఐనా
మీ బాగు కోరుకుంటరు
మాతృదేవతలు.
మీ కోసం పాత చెప్పులైన తొడుగుతరు ఐనా
మీ సంక్షేమం తలుసుకుంటరు మాతృదేవతలు.
మిమ్మల్ని విడువకుండ ఉండలేరు ఐనా
మీ భవిష్యత్తు కోసం
తపన పడ్తరు మాతృదేవతలు.
మీరు సమాజ మార్గ దర్శకులు
కావాలని కోరుకుంటరు
మాతృదేవతలు.
మీరు సమాజ దిశా నిర్దేశకులు కావాలని
తపిస్తరు మాతృదేవతలు.
ఇవి మట్టుకు మాత్రమే కొన్ని
ఇంకా తెలియనివి ఎన్నో ఎన్నెన్నో.
మీరు ఎదిగితే వాళ్ళు పడ్డ కష్టం
మర్చిపోతరు ముర్సిపోతరు
లేకుంటే కుమిలిపోతరు.
మాతృదేవతలకు మచ్చ తేకు
మానవత్వం మంట గలుపకు.



**అనపురం రమేశ్, ఎంఏ**
**ఇది నా స్వీయ రచన**
**ప్రచురణ నిమిత్తం మాత్రమే**

## బాల ఉగ్ర నరసింహస్వామిని, మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



కోదాడ జనవరి 16 (వాయిస్ టుడే ప్రతినిధి) జనగామ జిల్లా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆమె అత్త ఎన్నారై ఝాన్సీ రెడ్డిలు సోమవారం మండల పరిధిలోని తొగార్రాయి శి వారిలో గల మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, ఎర్రవరంలో గల శ్రీ బాల ఉగ్ర లక్ష్మినరసింహ స్వామి ఆలయాలలో సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన కోటి పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పేరొందిన ఆలయాలు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా వారికి ఆయా ఆలయ నిర్వాహకులు ,గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమరనాయిని వెంకటేశ్వరరావు, పగిడిమర్రి మదన్మోహన్రావు, బాలెబోయిన వెంకయ్య ,యాద ఉపేందర్ , భాషబోయిన్ భాస్కరరావు , లతీఫ్, లిక్కి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# బండి ప్రవర్తనతో నికార్సయిన కార్యకర్తలను దూరం చేసుకుంటున్న బీజేపీ

**-పొన్నంను విమర్శించే అర్హత 'బండి'కి లేదు**

**-ఎంపీగా కరీంనగర్ కు ఎన్ని నిధులు తీసుకొచ్చారో బండి స్వేతపత్రం విడుదల చేయాలి**

**- బీజేపీ ఎప్పటికీ బిఆర్ఎస్ కు బి టీమే**

**కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి**
**కొత్తకొండ శంకర్**

కరీంనగర్ జనవరి 16(వాయిస్ టుడే)కరీంనగర్: ఎంపీ బండి సంజయ్ కుమార్ వల్ల బిజెపికి తీవ్ర నష్టం జరుగుతోందని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ పొన్నం వల్ల కాంగ్రెస్ నాశనం అవుతుందని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. బండి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. బండి సంజయ్ ప్రవర్తన వల్లే భారతీయ జనతా పార్టీలో నికార్సైన కార్యకర్తలు బిజెపికి దూరం అవుతున్నారని తెలియజేశారు. ఎంపీగా కరీంనగర్ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. బిజెపిలోనే అంతర్గత కుమ్ములాటలను పరిష్కరించుకోలేని బండి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాజకీయ, సామాజిక పరిజ్ఞానం లేని బండి సంజయ్ కుమార్ కు మతాల పేరిట యువతను రెచ్చగొట్టి రాజకీయం చేయడం తప్ప ఏమీ తెలియదన్నారు. ఎంపీగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రజల సమస్యలను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.



గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్ని అక్రమాలకు, అవినీతికి పాల్పడినా గురించి మాట్లాడే ధైర్యం లేని బండి సంజయ్ కుమార్ ఈరోజు మంత్రిగా పొన్నం ప్రభాకర్ ప్రజలకు చేస్తున్న సేవను చూసి తట్టుకోలేక అర్థరహితంగా మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. బండి ఏం మాట్లాడతాడో ఒక్కొక్కసారి తనకే అర్థం కాదని, తన మాటల్లో చేతల్లో పనిలో ఎక్కడా స్పష్టత ఉండదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పదవిలో ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటున్నారన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా ఉంటూ నాయకులను, కార్య కర్తలను సమన్వయపరుస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను గెలిపించుకున్న ఘనత పొన్నం ప్రభాకర్ కే దక్కుతుందన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించాన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం మానుకొని ముందు బిజెపిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా బండి సంజయ్ కి హితవు పలికారు.